ఊరూరా 'వనమహోత్సవం'

నాగిరెడ్డిపేట/లింగంపేట/బాన్సువాడ రూరల్, జూలై 12: అడపాదడపా వర్షాలు కురుస్తుడడంతో గ్రామాల్లో వన మహోత్సవం కార్యక్రమం జోరుగా కొనసాగుతున్నది. ఎక్సైజ్ సీఐ షాకీర్ హైమద్ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట మండలంలోని లింగంపల్లి కలాన్‌లో 200, అచ్చయపల్లి గ్రామ శివారులో 700 కర్జూర మొక్కలను నాటా రు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గౌడ కులస్తులు పాల్గొన్నారు. లింగంపేట మండలంలోని భవానీపేట గ్రామంలో ఎక్సైజ్ శాఖ అధికారులు 1500 ఈత మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ షాకీర్, ఎంపీడీవో నరేశ్‌తోపాటు ఎక్సైజ్ శాఖ, ఈజీఎస్ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు. బాన్సువాడ మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో ఎంపీడీవో బషీరుద్దీన్ నర్సరీని పరిశీలించారు. గ్రామంలో పంపిణీ చేసిన మొక్కల వివరాలను క్షేత్రసహాయకునితో అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీవో సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

లింగంపేట మండలం భవానీపేట గ్రామంలో మొక్కలు నాటుతున్న అధికారులు

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కోనాపూర్‌లో వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీవో రాథోడ్ రమేశ్

బాన్సువాడ రూరల్, జూలై 12 : గ్రామంలో అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆర్డీవో రాథోడ్ రమేశ్ హెచ్చరించారు. బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఆయన శుక్రవారం పర్యటించారు. గ్రామంలో రోగాల బారిన పడిన కుటుంబాలతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న శానిటేషన్ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. దోమల మందును పిచికారీ చేయించాలని పంచాయతీ కార్యదర్శి భరత్‌ను ఆదేశించారు. వైద్య సిబ్బంది గ్రామంలో అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణరెడ్డి, వైద్యురాలు విజయ మహాలక్ష్మి తదితరులు ఉన్నారు.

16న తైబజార్ వేలం

మాచారెడ్డి, జూలై 12 : గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌కు సంబంధించిన వీక్లి, డెయిలీ మార్కెట్‌కు ఈ నెల 16న తైబజార్ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రిజ్వానా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు జీపీ కార్యాలయం లో తైబజార్ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తైబజార్ లో అక్రమాలు జరిగాయని మాజీ సర్పంచ్ హంజీనాయక్ చేసిన ఆరోపణల్లో నిజం లేదని, వారం రోజుల క్రితమే తైబజార్ వేలానికి కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు తైబజార్ వేలంలో పాల్గొనాలని సూచించారు.

రేషన్ బియ్యంలో కల్తీ

ఎల్లారెడ్డి, జూలై 12: పౌర సరఫరాల దుకాణాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం నాణ్యతగా ఉండడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. డీలర్లు నాసిరకం బియ్యం పంపిణీ చేస్తున్నారని వాపోతున్నారు. రేషన్ బియ్యంతో అన్నం వండితే సరిగా కావడం లేదని అంటున్నారు. బియ్యాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించకపోవడంతోనే పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఏకాదశి సందర్భంగా రేషన్ బియ్యంతో పిండివంటలు చేసుకోవడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయమై డిప్యూటీ తహసీల్దార్ చరణ్‌సింగ్‌ను వివరణ కోరగా.. బియ్యాన్ని పరిశీలిస్తామని తెలిపారు. బియ్యంలో పోషక విలువల కోసం ఇతర పదార్థాలను కలుపుతారని చెప్పారు. వాస్తవాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆవులు కనిపించడంలేదని ఫిర్యాదు

నస్రుల్లాబాద్, జూలై 12 : బీర్కూర్ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయానికి సంబంధించిన ఆవులు కనిపించడం లేదని బీర్కూర్ ఎస్సై రాజశేఖర్‌కు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలోని హనుమాన్ మందిరాకి వదిలిన 9 ఆవులు, 5 చిన్న లేగ దూడలు కనిపించడంలేదని, ఆవులను ఎవరో ఎత్తుకెళ్లారని, ఆవుల ఆచూకీ తెలుసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు ఫిర్యాదులో కోరారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

మాచారెడ్డి, జూలై 12 : మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో 13 ఏండ్లుగా పని చేసిన భవానీ అనే ఉపాధ్యాయురాలు శుక్రవారం బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం

రామారెడ్డి, జూలై 12: తెలంగాణ గ్రామీణ బ్యాంకు రామారెడ్డి శాఖ మేనేజర్‌గా పనిచేసి ఇటీవల బదిలీ అయిన నరేశ్‌ను పలువురు ఖాతాదారులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని రైతులు, వ్యాపారులు, ప్రజలకు మెరుగైన సేవలను అందించిన అతడు.. రీజనల్ మేనేజర్‌గా ప్రమోషన్ పొందడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పలు గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

భిక్కనూరు, జూలై 12 : కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌ను భిక్కనూరు మండల ప్రజాప్రతినిధులు శుక్రవారం కలిశారు. మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ జడ్పీటీసీ పద్మ, మాజీ వైస్ ఎంపీపీ యాదగిరి, మాజీ సర్పంచ్ తునికి వేణు, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సువర్ణ, యశోద, లీలావతి, సాయాగౌడ్, రాములు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు మహేందర్‌రెడ్డి, రాంచంద్రం, మల్లేశం, ప్రభాకర్, నర్సారెడ్డి, విండో చైర్మన్లు ఉన్నారు.

మాజీ ఎంపీటీసీలను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

వాహనం ఢీకొని మహిళలకు గాయాలు

బాన్సువాడ, జూలై 12 : బాన్సువాడ పట్టణంలోని బోధన్ వెళ్లే ప్రధాన రహదారిపై మార్నింగ్ వాక్ వెళ్తుండగా గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మహిళలకు గాయాలయ్యాయని పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలు గురువారం ఉదయం 5.30 గంటలకు వాకింగ్ వెళ్తుండగా బజాజ్ షోరూం వద్ద వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొట్టింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నష్టం జరగకుండా ఉద్యోగోన్నతి కల్పించాలి

కామారెడ్డి, జూలై 12 : ఒక్క శాతం కూడా నష్టం జరగకుండా అర్హతలను బట్టి 25 వేల మంది ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతి కల్పించాలని టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానం రద్దు చేయడంతోపాటు 2003 డీఎస్సీ వారికి మెమో అమలు చేయడానికి టీపీఆర్టీయూ కృషి చేస్తుందని అన్నారు. గతంలో మాదిరిగా ఉద్యోగోన్నతులు కల్పించేలా కొత్త సర్వీస్ రూల్స్ రూపకల్పన చేయడం టీపీఆర్టీయూ ఎజెండాగా పెట్టుకున్నదని అన్నారు. మోడల్ స్కూల్, ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులు, కేజీబీవీ వారికి కనీసం టైం స్కేల్ ఆర్థిక ప్రయోజనాలతోపాటు అకడమిక్ ఇయర్ సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. టీపీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్ రావు, జనరల్ సెక్రటరీ లక్ష్మీరాజం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి స్వగృహంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశాడు. - బాన్సువాడ, జూలై 12

నీరు నిల్వ ఉండకుండా చూడాలి

పిట్లంలో నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న సిబ్బంది

బాన్సువాడ రూరల్/బాన్సువాడ(పిట్లం)/పెద్ద కొడప్‌గల్, జూలై 12 : వర్షాకాలాన్ని దృష్టిలో పెటుకొని డ్రమ్ములు, కుండీల్లో రెండు రోజులకోసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూడాలని కొయ్యగుట్ట తండా గ్రామ ప్రత్యేకాధికారి ముజాహిద్ తండా వాసులకు సూచించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ నీటి డ్రమ్ములను పరిశీలించారు. ఎక్కువ రోజులు నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి రహేలాబేగం ఉన్నారు. పిట్లంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి సిబ్బందితో కలిసి పర్యటించారు. అనంతరం పంచాయతీ సిబ్బందితో ఆయిల్‌తో కూడిన బాల్స్‌ను తయారు చేయించారు. ఆయన వెంట అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు. పెద్దకొడప్‌గల్‌లోని ఎస్సీ కాలనీలో ఎంపీడీవో సూర్యకాంత్ పర్యటించి, ఇండ్లలో నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి, జూలై 12 : తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ శిక్షణ కేంద్రంలో టీజీపీఎస్సీ (గ్రూప్-1, 2024-25 సంవత్సరానికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైను, బుద్ధిస్ట్, పార్శీ) అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 19వ తేదీలోగా తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్, కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ 3వ అంతస్తు జామియా నిజామియా కాంప్లెక్స్, హైదరాబాద్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మైనార్టీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 040-23236112 నంబర్‌ను లేదా directormsccctelangana@gmail.comను సంప్రదించాలని పేర్కొన్నారు.

వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకాలు

రాజంపేట్, జూలై 12 : మండలంలోని బస్వన్నపల్లిలో వర్షాలు కురవాలని గ్రామస్తులు శుక్రవారం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. వానకాలం మెదలైనప్పటి నుంచి అరకొర వర్షాలు పడ్డాయని, మరో నాలుగు రోజుల్లో వర్షాలు కురవకపోతే పంటలు పండవని ఆందోళ వ్యక్తం చేస్తూ గ్రామ దేవతలకు జలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో యువ కు లు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

పిట్లంలో కంటి వైద్య శిబిరం

బాన్సువాడ, (పిట్లం) 12 : పిట్లంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్య నిపుణుడు భాస్కర్‌రెడ్డి వైద్య పరీక్షలు చేశారు. లయన్స్ ప్రతినిధులు లయన్ కాశిరెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు, జోన్ చైర్మన్ కిషన్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ సమద్, సభ్యుడు సంతోష్ ఉన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

గాంధారి, జూలై 12: విద్యుదాఘాతం తో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని నేరల్ గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన హరిజన నవీన్ (27) గురువారం పొద్దుపోయాక ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్ రిపేర్ చేస్తున్నాడు. ప్రమాదవశాత్తు చేతి కి విద్యుత్ షాక్ తగిలి, పక్కనే ఉన్న గోడపై పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు కాగా.. కుటుంబీకులు గాం ధారిలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అతడు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించా రు. నవీన్ అవివాహితుడని, అతడి తల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మైనార్టీ పాఠశాలలో 15న స్పాట్ అడ్మిషన్లు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 12: ఎల్లారెడ్డి పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఈనెల 15వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పద్మ సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో ఆరు, 6లో ఒకటి, 9లో నాలుగు, ఎస్సెస్సీలో 14 సీట్ల చొప్పున మైనార్టీ కోటాలో ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు అడ్మిషన్ కోసం పాఠశాలలో నేరుగా సంప్రదించాలని సూచించారు.

గ్రామాలను సందర్శించిన మండల ప్రత్యేకాధికారులు

సమస్యలు లేకుండా చూడాలని స్థానిక అధికారులకు ఆదేశం

ఎల్లారెడ్డి కస్తూర్బాలో రికార్డులు పరిశీస్తున్న ఆర్డీవో ప్రభాకర్

బోరుబావి వద్ద శుభ్రం చేయించాలని సూచిస్తున్న డీఈవో రాజు

నాగిరెడ్డిపేట/ లింగంపేట/ ఎల్లారెడ్డి రూరల్, జూలై 12: ఆయా మండలాల్లోని పలు గ్రామాలను మండల ప్రత్యేకాధికారులు శుక్రవారం సందర్శించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. నాగిరెడ్డిపేట కస్తూర్బా పాఠశాలను మండల ప్రత్యేకాధికారి వీరాస్వామి సందర్శించి రికార్డులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. పాఠశాల ప్రత్యేకాధికారిణి వీణతో మాట్లాడారు. విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు.

లింగంపేట మండల ప్రత్యేకాధికారి, డీఈవో రాజు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. లింగంపేట కస్తూర్బా గురుకుల పాఠశాలను సందర్శించి కొత్తగా అడ్మిషన్లు పొందిన విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. మెంగారం గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు కుడుతున్న యూనిఫామ్‌లను పరిశీలించారు. అనంతరం కోర్పోల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలోని బోరుబావి వద్ద అపరిశుభ్రంగా ఉండడంపై అసహనం వ్యక్తంచేశారు. శుభ్రం చేయించాలని హెచ్ఎంను ఆదేశించారు. మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకును సందర్శించారు. డెయిరీ, ఫిష్ యూనిట్లు నెలకొల్పడానికి సహకారం అందించాలని బ్యాంక్ మేనేజర్‌కు సూచించారు. ఆయనవెంట ఏపీఎం చామంతి శ్రీనివాస్, హెచ్ఎం రవీంద్ర శర్మ, సీసీలు మెహర్, శ్రావణ్, స్వప్న, గ్రామ సంఘం అధ్యక్షురాలు భాగవ్వ, భూలక్ష్మి, వీవోఏలు పోశెట్టి, లావణ్య ఉన్నారు.

ఎల్లారెడ్డి కస్తూర్బా పాఠశాలను మండల ప్రత్యేకాధికారి, ఆర్డీవో మన్నె ప్రభాకర్ తనిఖీ చేశారు. పాఠశాలలో చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పాఠశాల ప్రిన్సిపాల్ నునుగొండ అంజనకు సూచించారు. ఆయన వెంట ఎంపీవో ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

నైతిక విలువలు పెంచేలా

జాతీయ విద్యా విధానం ఉండాలి

సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్

బిచ్కుంద, జూలై 12: నైతిక విలువలు పెంచేలా జాతీయ విద్యా విధానం ఉండాలని ప్రొఫెసర్ తాడేపల్లి పతాంజలి అన్నారు. బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీ(అటానమస్)లో రెండు రోజులుగా కొనసాగుతున్న 'నూతన జాతీయ విద్యా విధానం - 2020' సదస్సు శుక్రవారం ముగిసింది. చివరి రోజు సదస్సును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు విభాగాధిపతి దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సదస్సులో ప్రొఫెసర్ తాడేపల్లి పతాంజలి మాట్లాడుతూ.. భారతదేశం ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలు పెంపొందిస్తుందని, వాటిని పెంచే విధంగా జాతీయ విద్యా విధానం ఉంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అనంతరం బిచ్కుంద కాలేజీ ప్రిన్సిపాల్ చంద్ర ముఖర్జీ మాట్లాడుతూ.. సెమినార్ విజయవంతం చేసిన నిర్వాహకుడు డాక్టర్ హన్మాండ్లుతోపాటు కామర్స్ విభాగం వారికి కృతజ్ఞతలు తెలిపారు. సదస్సులో టీయూ కామర్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ రాంబాబు, బిచ్కుంద కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, అకడమిక్ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోయా పరిశీలన

బిచ్కుంద, జూలై 12: మండలంలోని చిన్న దడ్గి గ్రామంలో రైతులు సాగుచేస్తున్న సోయా పంటను మండల వ్యవసాయాధికారి రాజలింగం శుక్రవారం పరిశీలించారు. రసం పీల్చే, కాండం తొలుచు పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. పల్లాకు, దోమ తెగులు ఆశించిన సోయా పంటలో ఎకరాకు పది జిగురు అట్టలు అమర్చుకోవాలని సూచించారు. పసుపు రంగు ఉన్న సోయా చెట్లను పీకేయాలని తెలిపారు.

వాహనాల తనిఖీ

బీబీపేట్, జూలై 12: బీబీపేట్ మండలంలోని బీబీపేట-జనగామ రోడ్డులో ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన ధ్రువ పత్రాలు లేని 20 మంది వాహనదారులకు జరిమానా విధించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని ఇస్తున్న నాయకులు

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వినతి

ఎల్లారెడ్డి, జూలై 12: ఎల్లారెడ్డి సహకార పరపతి సంఘానికి సంబంధించిన స్థలం కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, డైరెక్టర్లు కలిసి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసానికి శుక్రవారం వెళ్లి స్థలానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. సొసైటీ పరిధిలోని లింగారెడ్డిపేట గ్రామ శివారులో ఉన్న సర్వే నంబర్ 692ఆ, 695ఆ లో 16గుంటల స్థలం ఉన్నదన్నారు. కొంత స్థలానికి ప్రహరీ నిర్మిస్తున్నారని, రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పీఏసీఎస్ డైరెక్టర్లు గోపీకృష్ణ, కుర్మ సాయిబాబా, వినోద్‌గౌడ్, చెన్న లక్ష్మణ్, శంకర్, సురేందర్, తిరుపతి తదితరులు ఉన్నారు.

Office of the Executive Engineer, TGMSIDC, Division, NIZAMABAD
C.D.S. Building premises, Gangasthan Phase - I,
Ganesh nagar colony Road No.3, Nizamabad - 503 002
Short Tender Notice No: 03/EE/TGMSIDC/NZB/2024-25 Dt.12.07.2024

Tender invited through e- procurement for the work of **Procurement and Supply of Certain Furniture for Telangana Diagnostics District Hub at Kamareddy in Kamareddy District (Pathology lab).**

The other details can be seen at website **https://tender.telangana.gov.in**

Sd/- Executive Engineer,
TGMSIDC, DIVISION, NIZAMABAD

కస్తూర్బా ఎస్‌వో బదిలీ

నాగిరెడ్డిపేట, జూలై 12: నాగిరెడ్డిపేట కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారిణి వీణ ఎల్లారెడ్డికి బదిలీ అయినట్లు ఎంఈవో వెంకటేశం శుక్రవారం తెలిపారు. నాగిరెడ్డిపేట కస్తూర్బా ఉపాధ్యాయురాలు స్వర్ణలతకు తాత్కాలికంగా ప్రత్యేకాధికారిణిగా బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు.

ఫర్టిలైజర్ దుకాణాల్లో ధరల పట్టికను ఏర్పాటు చేయాలి

స్టాక్ వివరాలను పరిశీలిస్తున్న ఏవో నరేశ్

గాంధారి, జూలై 12: విత్తన, పురుగు మందుల దుకాణాల్లో ధరల పట్టికను తప్పకుండా ఏర్పాటు చేయాలని మండల వ్యవసాయాధికారి నరేశ్ అన్నారు. మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాకు రికార్డులు, విత్తన బస్తాలను పరిశీలించారు. రైతులకు రసీదులు ఇవ్వాలని, ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **23 జులై, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. **రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:**

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	కామారెడ్డి	XXXXXXXXXX3804	చేపూరి కృష్ణమూర్తి	151050	07-జూన్-24	38.7	33.6
2	నిజామాబాద్	XXXXXXXXXX1703	టీకు లావణ్య	71725	07-జూన్-24	19.7	19.01
3	ఆర్మూర్ NIZA TG	XXXXXXXXXX7126	కందూరి ప్రశాంత్	114659	15-మార్చి-24	29.95	28.45

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

పెండింగ్ బిల్లులపై విచారణ

లింగంపేట, జూలై 12: మండలంలోని రాంపల్లి గ్రామంలో పెండింగ్ బిల్లుల విషయమై పంచాయతీ ప్రత్యేక అధికారి రవికుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. గ్రామ మాజీ సర్పంచ్ పుల్లబోయిన సాయిలు తాను చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు ఇవ్వడం లేదని ఎంపీడీవో నరేశ్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. దీంతో ఎంపీడీవో ఆదేశాల మేరకు పంచాయతీ ప్రత్యేక అధికారి విచారణ చేపట్టారు. మాజీ సర్పంచ్ చేసిన పనులకు పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించినట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. నివేదికను ఎంపీడీవోకు అందిస్తామన్నారు.